క్లుప్తంగా

రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



ఆన్‌లైన్ రికార్డులను పరిశీలిస్తున్న ఉప సంచాలకుడు రవికుమార్

టెక్కలి: సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలో వివిధ రకాల రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఖజానా శాఖా ఉప సంచాలకుడు సీహెచ్.రవికుమార్ ఆదేశించారు. టెక్కలి సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. వివిధ రకాల బిల్లులకు సంబంధించి ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించారు. పెండింగ్ బిల్లులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏటీఓ రామకృష్ణ, ఎస్‌టీఓ భవానీ భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది మన్మథరావు, తులసీరావు, ప్రదీప్, శ్రీనివాసరావు, సతీష్ పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు వితరణ



వస్త్రదానం చేస్తున్న దృశ్యం

మందస: మందస పట్టణంలో శుక్రవారం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కొత్తవీధికి చెందిన పట్నాల మోహనరావు ఆచారి అమెరికాలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మోహనరావు సౌజన్యంతో సోదరుడు పట్నాల మనోహరరావు ఆచారి 150 మంది పేదలకు దుస్తులు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పొందర దుదిష్టి పాత్రో, ఉపాధ్యాయులు ప్రభాకర పట్నాయక్, బి.బైరాగి, కార్మిక నాయకుడు బుడకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

మందుల దుకాణాల్లో తనిఖీలు



సోంపేటలో మందుల దుకాణం తనిఖీ చేపడుతున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

సోంపేట: మందుల దుకాణాల్లో పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా అమ్మరాదని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ కల్యాణి అన్నారు. సోంపేట, కవిటి మండలాల్లో పలు మందుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. కిడ్నీ రోగులను దృష్టిలో పెట్టుకుని పెయిన్ కిల్లర్స్ అమ్మకాలు తగ్గించాలన్నారు. తనిఖీల్లో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలపై భయం వీడాలి

కాశీబుగ్గ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న పరీక్ష పే చర్చ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ తపస్వి పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలన్నారు. జిల్లా కన్వీనర్ కొర్రాయి బాలకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలవలస వైకుంఠరావు, హేమచలం, పెంట రత్నాకర్, నెయ్యిల వసంతరావు పాల్గొన్నారు.

రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

టెక్కలి: టెక్కలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో స్వల్ప కాలిక రుణాలు తీసుకున్న రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షుడు పి.జనక మోహన్‌రావు, సీఈఓ పి.శ్రీమన్నారాయణ దాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష రూపాయలు లోపు రుణం తీసుకున్న వారు 4 శాతం వడ్డీ, ఆపైన రుణం తీసుకున్న వారు 7 శాతం వడ్డీ చెల్లించి రుణాలు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌తో పాటు ఒరిజినల్ 1బీతో బ్యాంకులో సంప్రదించాలని సూచించారు.

కృపారాణి పరామర్శ



హేమసుందరరాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న కృపారాణి

కోటబొమ్మాళి: మండలంలోని కమలనాభపురం గ్రామానికి చెందిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, సర్పంచ్ ఎస్.ధనలక్ష్మిల కుమార్తె కుమారిశ్రీ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి పరామర్శించారు. కార్యక్రమంలో చిన్నసాన ఎంపీటీసీ నంభాల్ల రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, కిష్టుపురం సర్పంచ్ బొడ్డు వెంకటరమణ, వార్డు సభ్యుడు మొజ్జాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

26 నుంచి ఫ్లెక్సీల నిషేధం

కాశీబుగ్గ: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 26 నుంచి పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ ప్రింటింగ్, వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ టి.అప్పలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం



బొడ్డపాడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి అప్పలరాజు

- గడప గడపకు మన ప్రభుత్వంలో మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస : పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని, ఏ ప్రభుత్వం ఇవ్వని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టరు సీదిరి అప్పలరాజు చెప్పారు. పలాస మండలం బొడ్డపాడు పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సుమారు 300 ఇళ్లకు వెళ్లి పథకాల లబ్ధిని వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొందరికి సాంకేతిక కారణాల వల్ల రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు అందలేదని తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి సూచనలిచ్చారు. అనంతరం మామిడిపల్లిలో ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొడ్డపాడు సర్పంచి తామాడ మదన్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎన్నో ఏళ్లుగా మామిడిపల్లిని వేధిస్తున్న రహదారి సమస్యను పరిష్కరించామన్నారు. మరోసారి మన ప్రభుత్వం రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పలాస ఎంపీడీఓ రమేష్‌నాయుడు, తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీపీ ఉంగ ప్రవీణ, జెడ్పీటీసీ మచ్చ రత్నాలు ధనరాజు, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, యువజన కార్యదర్శి ఎం.ఎన్.మూర్తి, ఎంపీటీసీ మద్దిల పాపారావు, దువ్వాడ రవి, కొర్ల సంతోష్, సైని దేశయ్య, సార్ర తిరుపతిరావు, బ్రాహ్మణతర్లా... బాహాడపల్లి ఎంపీపీ డొక్కర దానయ్య, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ మాధవరావు, దంతం వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



మామిడిపల్లి సభలో మాట్లాడుతున్న మంత్రి

రాష్ట్రంలో సంక్షేమ పాలన



కవిటిలో పథకాల కరపత్రాలు అందజేస్తున్న పిరియా సాయిరాజ్

- గడపగడపకు మన ప్రభుత్వంలో సమన్వయకర్త సాయిరాజ్

కవిటి: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన అజెండా అని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. కవిటి–2 సచివాలయం పరిధిలో 8, 9, 10, 13వ వార్డుల పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా కలిగిన పథకాల లబ్ధిని వివరించారు. అర్హులే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇంకా సంక్షేమ పథకాలు అందకపోతే సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, దుక్క లోకేశ్వరరెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీలు పి.నీలాచలం, జె.యుగంధర్, కె.ప్రకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సొంఠినూరు కొండపై సమగ్ర సర్వే చేపట్టాలి

నందిగాం: పెద్దతామరాపల్లి సచివాలయ పరిధిలోని సొంఠినూరు కొండపై గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను వెలికి తీసి, ప్రభుత్వం అందజేసిన పట్టాదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పలాస ఆర్డీఓ తమరాల సీతారామమూర్తిని కోరారు. శుక్రవారం పెద్దతామరాపల్లిలో గడప–గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. దేవాంగ, కాపు వీధుల్లో పర్యటించి పథకాల లబ్ధిని వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు తమకు సర్వే నంబరు 99లో 27.60 ఎకరాలకు 17 మందికి, సొంఠినూరు సరిధిలో సర్వే నంబరు 1లో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలు ఉన్నాయని, ప్రస్తుతం 1బీలు రావడం లేదని, సొంఠినూరులో పట్టాలు ఇచ్చినా స్థలం ఎక్కడ ఉందో తెలియడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన దువ్వాడ పలాస ఆర్డీఓతో గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయించారు. గతంలో పలువురు టీడీపీ నాయకులు కొండపై పట్టాలు పొందారని చెప్పారు. వారి వల్ల నిజమైన పట్టాదారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. అనంతరం ఆర్డీఓ స్పందిస్తూ సమగ్ర భూ సర్వేలో సమస్య పరిష్కారమవుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎం.సుధారాణి, ఆర్ఐ రాధాకృష్ణ, మండల సర్వేయర్ జోగారావు, సర్పంచ్ తమిరె సుధారాణి దేవేంద్ర, ఎంపీటీసీ సైలాడ లావన్న, నాయకులు యర్ర చక్రవర్తి, జద్యాడ జయరాం, టొంప రామారావు, తమిరె బలరాం, తమిరె ఫల్గుణరావు, పోలాకి మోహనరావు, నాగా రామారావు, మడపాల సంజీవరావు, కూన శాంతారావు, అట్టాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ

ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పూర్తి దిగుబడిలో 80 శాతం లక్ష్యం సాధించినప్పటికి రైతుల వద్ద ఉన్న మిగిలిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ కాన్ఫరెన్సు హాలులో శుక్రవారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జేసీ నవీన్‌కు సమస్య వివరించారు. కవిటి, ఇచ్ఛాపురం మండలాల్లో మిల్లుల కొరత కారణంగా పలాస ఆ పైన దూరపు ప్రాంతాల్లో ఉన్న మిల్లులకు అనుసంధానం చేయడం వల్లే స్థానిక రైతులు వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని చెప్పారు. మిగులు ధాన్యం సేకరణకు స్థానిక మిల్లుల సామర్థ్యం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోంపేట మండలంలోని అన్ని ఆర్‌బీకేలను కంచిలి మండలంలోని అన్ని మిల్లులతో అనుసంధానం చేయాలన్నారు. అనంతరం జేసీ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.



జేసీకి సమస్య వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం

మందస: పేదలందరికీ వైద్యం అందివ్వాలన్న ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ డొక్కరి దానయ్య, మందస సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ అన్నారు. మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అంకితభావంతో పని చేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సీహెచ్ లక్ష్మణమూర్తి, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు, వైద్యాధికారులు మద్దిల సంపత్‌రావు, తామాడ శైలజ, హెల్త్ ఎడ్యుకేటర్ డి.మంగమ్మ, పీహెచ్‌ఎన్ ఎస్.పెంటమ్మ, హెచ్‌వీ ఎస్.రుక్మిణి, స్టాఫ్‌నర్స్ జి.వెంకటలక్ష్మి, ఫార్మసిస్టు టి.లీలారాణి, ఎల్టీ వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మందస పీహెచ్‌సీని పరిశీలిస్తున్న ఎంపీపీ దానయ్య, అధికారులు

బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు సాయం

కాశీబుగ్గ: రాష్ట్రస్థాయిలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్న బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కాశీబుగ్గ జెడ్పీహెచ్ స్కూల్ చెందిన ఎస్.ప్రియమణి, జె.జోత్స్న జిల్లా తరఫున ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న ఈ పోటీలకు వెళుతున్న సందర్భంగా శుక్రవారం గ్రీన్‌ఆర్మీ అసోసియేషన్ ప్రతినిధులు నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వై.చిన్నంనాయుడు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్, ఇరిగేషన్ అధికారి పి.శ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్.ఉపేంద్రరెడ్డి, పీఈటీ శ్రీనివాసరావు, జె.రవి, నగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాట్, నగదు అందిస్తున్న గ్రీన్‌ఆర్మీ ప్రతినిధులు

25 నుంచి గావు సంబరాలు



కరపత్రాలు విడుదల చేస్తున్న గొల్లకంచిలి గ్రామస్తులు

కంచిలి: గొల్లకంచిలిలో గణప వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 1 గంగాదేవి గావు సంబరాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు స్థానిక నిమ్మాసిని అమ్మవారి ఆలయం వద్ద సంబరాల కరపత్రాలను గ్రామస్తులు శుక్రవారం ఆవిష్కరించారు.

గ్రామసారథుల నియామకం

కోటబొమ్మాళి: మండలంలోని 27 గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామ సారథుల నియామకానికి చర్యలు తీసుకుంటున్నట్లు కోటబొమ్మాళి సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్‌తో కలిసి శుక్రవారం కోటబొమ్మాళి, కిష్టుపురం, పట్టుపురంలో గ్రామసారథులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, బొడ్డు వెంకటరమణ, మెట్ట సింహాచలం, వార్డు మెంబర్లు మొజ్జాడ శ్రీనివాసరావు, ఇర్రి చిరంజీవి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సంతబొమ్మాళి: మండలంలోని కూర్మనాథపురంలో ఈ నెల 17న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కర్రి అప్పారావు(59) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ పనులు చేసుకునే అప్పారావు ఈ నెల 17న డీపీఎన్–కోటబొమ్మాళి రహదారి పక్కన నిల్చుని ఉండగా ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకెళ్లి అనంతరం శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. అప్పారావుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన మైనర్, ద్విచక్ర వాహన యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు నౌపడ ఎస్సై మహమ్మద్ ఆలీ తెలిపారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు కేజీబీవీ బాలికలు



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోటబొమ్మాళి: నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ –14, 17 నెట్ బాల్ పోటీలకు కోటబొమ్మాళి కేజీబీవీకి చెందిన యు.పావని, పి.సుధారాణి, డి.హేమలత, జె.హేమలత, పి.దివ్య, కె.జ్యోత్స్న, కె.యామిని, ఎం.అశ్విని ఎంపికయ్యారు. వీరంతా శుక్రవారం బయలుదేరివెళ్లారు. పతకాలతో తిరిగి రావాలని ప్రిన్సిపాల్ పి.వెంకటరత్నం ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ ఆర్.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస: ప్రతి పదో తరగతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యు.టి.ఎఫ్ ఉపాధ్యాయులు తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను మంత్రి అందచేశారు. చినబాడాం గ్రామానికి చెందిన కన్నయ్య మాస్టారు ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పుస్తకాలను సమకూర్చారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సనపల రాధాకాంత్, కింతల సుజాత, యు.టి.ఎఫ్ నాయకులు కంచరాన రమేష్, వెంకటరమణ, హెచ్‌ఎం ఎ.వీ రాజు, ఎంపీటీసీ మద్దిల పాపారావు, సర్పంచ్ తామాడ మదన్ తదితరులు పాల్గొన్నారు.

వరదనీటి సమస్యకు పరిష్కారం



రోడ్డు కల్వర్టు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ వాణి, ఎంపీపీ తదితరులు

- టెక్కలిలో సంతోషిమాత ఆలయం వద్ద కల్వర్టు పునర్నిర్మాణానికి శంకుస్థాపన
- త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ ఆదేశం

టెక్కలి: డివిజన్ కేంద్రమైన టెక్కలిలోని పీఆర్ రోడ్డులో సంతోషిమాత ఆలయం వద్ద వరద నీటి సమస్యకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరిష్కారం చూపారు. సుమారు రూ.19.99 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు కల్వర్టు పునర్నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో అప్పటి మంత్రి అచ్చెన్నాయుడు అనుచరులు కమీషన్లకు కక్కుర్తి పడి ప్రణాళికా లోపంతో చేసిన కల్వర్టు పనుల వల్ల వర్షం పడిన ప్రతిసారీ ఈ ప్రాంతం చెరువుగా మారుతోందన్నారు. ప్రధాన రోడ్డులో రాకపోకలు నిలిచిపోయే పరిస్థితులు దాపురించాయన్నారు. అటువంటి దుస్థితి లేకుండా పక్కా ప్రణాళికతో మరలా రోడ్డు కల్వర్టు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇటీవల టెక్కలిలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ఇదే సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్‌అండ్‌బీ అధికారులతో ప్రతిపాదనలు రూపొందించామని వివరించారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా భవిష్యత్‌లో ఎటువంటి వరద నీటి సమస్య లేకుండా కల్వర్టు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రోడ్డు కల్వర్టు నిర్మాణం విషయమై పట్టుమహాదేవి కోనేరును పరిశీలించి అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, మాజీ ఎంపీపీ టి.జానకిరామయ్య, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, కోఆప్షన్ సభ్యుడు హేరంబో, ఎంపీటీసీ కె.పార్వతి, ఆర్ అండ్ బీ డీఈ రవికాంత్, జేఈ సతీష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతాడ గణపతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు పాల్గొన్నారు.

వలంటీర్లపైనా ఏడుపేనా?

కంచిలి: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా అమలవుతున్న వలంటీర్ల వ్యవస్థపై రామోజీరావుకు, చంద్రబాబుకు ఎందుకంత ఏడుపు అని వైఎస్సార్‌సిపి సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ప్రశ్నించారు. కవిటిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనాడు చంద్రనాడుగా మారిందని, వలంటీర్ల సేవలను పచ్చగ్యాంగ్ తట్టుకోలేక పోతుందన్నారు. పథకాలను దోచుకున్న జన్మభూమి కమిటీలకు, సేవే పరమావధిగా పనిచేస్తున్న వలంటీర్లకు తేడా తెలియడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందించేలా నమ్మకాన్ని కలిగించిన వ్యవస్థను చూసి పచ్చగ్యాంగ్ తట్టుకోలేకపోతోందన్నారు. సమావేశంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మాజీ రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, కవిటి మండల పార్టీ అధ్యక్షుడు కడియాల ప్రకాశ్, కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, మానెక శంకర్ ప్రధాన్, మండల కో–ఆప్షన్ సభ్యుడు పాండవ శేఖర్, దుద్ది ధర్మారావు, ఎలమంచి నీలయ్య, పిన్నింటి జయరావు, కర్రి శేషయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్నపిరియా సాయిరాజ్, నాయకులు

సంక్షిప్తంగా..

యువతికి ఆర్థిక సాయం



హేమలతకు నగదు అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని డొంకూరు గ్రామానికి చెందిన బడే హేమలత అనే మత్స్యకార యువతి కొంతకాలంగా నరాల బలహీనతతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నట్లు తెలుసుకున్న స్పెషల్ గయ్స్ ఫౌండేషన్(ఎస్‌జీఎఫ్) సభ్యులు శనివారం రూ.6,000 నగదు అందజేశారు.

దామోదర్ సేవలు వెలకట్టలేనివి

సోంపేట: బేసిరామచంద్రాపురంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వాసెట్టి దామోదర్ చేసిన సేవలు వెలకట్టలేనివని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. ఎంపీటీసీ వాసెట్టి సుజాత భర్త దామోదర్ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు డాక్టర్ నిమ్మన దాస్, పైల దేవదాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రౌతు విశ్వనాథం, నాయకులు బుద్దాన శ్రీకృష్ణ, బతకల మోహనరావు, శిలగాన భాస్కరరావు, ఎస్.హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా

ఇచ్ఛాపురం రూరల్: చిరు వ్యాపారుల పెట్టుబడికి ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా అందజేస్తున్న జగనన్న తోడు పథకంపై క్షేత్రస్థాయిలో ప్రచారం కల్పించాలని ఎంపీడీఓ కె.రామారావు అన్నారు. శనివారం మహిళా సమాఖ్య భవనంలో వీఓఏలతో సమావేశం నిర్వహించారు. డీసీసీబీ బ్యాంకు మేనేజర్ దినమణి, సెర్ప్ ఏపీఎం ప్రసాదరావు పాల్గొన్నారు.

గృహహక్కు పత్రాలతో అధిక ప్రయోజనం

సోంపేట: సంపూర్ణ గృహ హక్కు పత్రాలతో లబ్ధిదారులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద అన్నారు. పలాసపురంలో సర్పంచ్ తడక జోగారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సంపూర్ణ గృహహక్కు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాలాకి రమణమూర్తి, పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

'పొలంబడి'తో ప్రయోజనం

కంచిలి: మండలంలోని గోకర్ణపురంలో శుక్రవారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో అపరాలను సాగుచేస్తే లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయాధికారి బి.ధనుంజయ తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం యాంకర్ శివానంద్, ఐసీఆర్‌పీలు చిట్టిబాబు, కామరాజు, వీఏఏ వల్లభరావు, ఐబీఎస్‌డీఏ యశోద పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

కోటబొమ్మాళి: పాడి రైతుల అభివృద్ధికి గ్రామ వెటర్నరీ అసిస్టెంట్లు కృషి చేయాలని కోటబొమ్మాళి వెటర్నరీ ఏడీ ఎం.లోకనాథం అన్నారు. శుక్రవారం ఏడీ కార్యాలయంలో పాడిరైతుల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వెటర్నరీ సహాయకులు ఎస్.శాంతారావు, వి.భానోజీరావు, కె.ధర్మారావు పాల్గొన్నారు

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

మందస: ప్రభుత్వ పథకాలతో మహిళలు అభ్యున్నతిబాటలో పయనింపజేయాలని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గొడబ ప్రసాదరావు(సెర్ప్) పిలుపునిచ్చారు. జగన్నాథపురంలో సర్పంచ్ బత్తిని వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దున్న బుజ్జి, సత్తాశుష్టి, బాలకృష్ణ, బృందావనం, వీఓఏలు రేవతి, భీమారావు పాల్గొన్నారు.

'అదనపు ధాన్యం తీసుకుంటున్నారు'

టెక్కలి: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సమయంలో మిల్లర్లు అదనంగా ఐదు కిలోల వరకు ధాన్యం లాగేసుకుంటున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు టెక్కలిలోని విశ్వకిరణ్ రైస్ మిల్లు వద్ద శుక్రవారం రైతులు నిరసనకు దిగారు. కస్టోడియన్ అధికారులు లేకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించాలని రైతులు కోరారు.

ముగిసిన శిక్షణ శిబిరం



శిక్షణ ముగింపులో క్రీడాకారులు, ప్రోత్సాహకులు

కాశీబుగ్గ: పలాస మైదానంలో జరుగుతున్న జాతీయస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీల శిక్షణ శిబిరం శుక్రవారం రాత్రి ముగిసింది. ఈ సందర్భంగా పలాసకు చెందిన జోగి శ్యామల జ్ఞాపకార్థం ఆమె భర్త ఎస్ఐ రామారావు క్రీడాకారులకు యూనిఫాం అందించారు. వీరంతా ఈ నెల 22 నుంచి అనకాపల్లిలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వ్యాపారవేత్త మల్లా భద్రయ్య, రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ సంయుక్త కార్యదర్శి సీహెచ్ పద్మలోచనం, క్రీడాకారులు, ఎం.దామోదర్, దిలీప్, గోవింద్ పాల్గొన్నారు.

బాలికలను ప్రోత్సహిద్దాం



ఇచ్ఛాపురం రూరల్: బలరాంపురంలో జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవం

నేటి ఆడపిల్లే.. రేపటి అమ్మ అని, బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ బాలికా వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల వద్ద శుక్రవారం 'బేటీ బచావో–బేటీ పడావో' కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, బాలికలు ర్యాలీగా వెళ్తూ బాలికా విద్య ఆవశ్యతపై నినాదాలు చేశారు. –సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఐసీడీసీ సీడీపీఓ నాగరాణి



కవిటి: కవిటి ఉన్నత పాఠశాల వద్ద మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత